శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రూరల్‌లో బెట్టింగ్ బంగార్రాజులు సై అంటే సై



**నెల్లూరు రూరల్, మే 17, ప్రభాతవార్త** రికార్డులు కొల్లగొడుతున్న ఏపి ఎన్నికలు ఎన్నడూ లేని స్థాయిలో బెట్టింగ్.. ఆ సీట్లపై రూ. కోట్లల్లోనే.. కాయ్ రాజా కాయ్ అంటున్న బెట్టింగ్ రాయులు నెల్లూరు రూరల్‌లో బెట్టింగుల పర్వం.. మా నాయకుడు గెలుస్తాడంటే మా నాయకుడు గెలుస్తాడంటూ సవాళ్లు.. ఆదాలనా, కోటంరెడ్డి.ఎవరు, తేల్చుకుందాం రండి.. ఏపీ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఇప్పటికే బెట్టింగ్ మొదలైపోయింది. క్రికెట్ నుంచి కబడ్డి దాకా ప్రతిదానిపైనా బెట్టింగ్ కాసే మన బెట్టింగ్ బంగార్రాజులు ఏపీ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుంది.. ఏ అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుందనే దాని నుంచి మొదలుకుని, సీట్ల సంఖ్య వరకు ప్రతి అంశంపైనా బుకీలు పందేలు కాస్తున్నారు. ఏపీ ఎన్నికలపై నెల్లూరు రూరల్‌లో బాగా బెట్టింగ్ నడుస్తోంది. ప్రధాన నేతల పనితీరు, పార్టీలకు సీట్ల లెక్కల పై పెద్ద ఎత్తున బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. నెల్లూరు జిల్లా ఎన్నికలకు సంబంధించి ముఖ్యమంగా నెల్లూరు రూరల్ వంటి నియోజకవర్గాలపై భారీగా బెట్టింగ్ నడుస్తున్నట్లు టాక్. నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి తెలుగుదేశం పార్టీ తరపున కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పోటీచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గాలపై బుకీలు ప్రత్యేక దృష్టిసారించారు. ఈ
నియోజకవర్గాలలో మెజారిటీపై బెట్టింగ్ భారీగా నడుస్తున్నట్లు సమాచారం. లక్ష నుంచి 50 లక్షల వరకు పందేలు కాస్తున్నట్లు టాక్. విజయ్ సాయి రెడ్డి పోటీచేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి పైనా భారీగా పందేలు జరుగుతున్నాయి. తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పైన సుమారు రూ. 10 కోట్ల వరకు బెట్టింగ్ జరిగినట్లు అంచనా. కౌంటింగ్ రోజు నాటికి ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. బుకీలు, ఆ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల కంటే 2024 ఎన్నికలకే బెట్టింగ్ ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిసింది. ఈ ఎన్నికల్లో విజయం కోసం వైసిపి, టిడిపి హోరాహోరీగా తలపడుతున్నాయి. పోలింగ్ తేదీ వరకు ప్రచారాన్ని సైతం పోటాపోటీగా నిర్వహించాయి. దీంతో ఏ పార్టీ గెలుస్తుందనేదాని పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాల పై కఠిన చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్,మే 17,ప్రభాతవార్త:** పర్యవరణ పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన నిషేదిత కాలుష్య కారక ప్రమాణాలను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కఠినంగా అమలు చేస్తున్నామ ని, అందులో భాగంగా కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ తెలియజేశారు.డాక్టర్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై స్థానిక స్టోన్ హౌస్ పేట ప్రాంతంలోని పలు దుకాణాల్లో శుక్రవారం తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు.వివిధ దుకాణాల నుంచి రెండు టన్నుల నిషేధిత ప్లాస్టిక్ ను జప్తు చేసుకుని దుకాణాల నిర్వాహకులకు జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై దాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.నిషేధిత సింగిల్ యైజ్డ ప్లాస్టిక్ విక్రయాలపై సమీప సచివాలయం లేదా కార్పొరేషన్ లె సమాచారం అందించాలని కోరారు.కాలుష్య కరమైన ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు.ప్రతి ఒక్క వినియోగదారుడూ బాధ్యతగా వ్యవహరిస్తూ,వస్తువులను తెచ్చుకునేందుకు తమ వెంట జౌళి,నార,గుడ్డ సంచులను మాత్రమే ఉంచుకోవాలని డాక్టర్ కోరారు.శానిటేషన్ సైపర్ వైజర్లు,ఇన్సెపెక్టర్లు,సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు,సిబ్బంది పాలనఒగన్నారు.

## రక్తపోటు పై అవగాహన తప్పనిసరి

**నెల్లూరు, మే 17, ప్రభాతవార్త - వైద్యం** అధిక రక్తపోటు పై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య తెలిపారు. శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న డిఎంహెచ్ఓ కార్యాలయంలో ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవాన్ని సందర్భంగా పెంచలయ్య ఆధ్వర్యంలో అధిక రక్తపోటు పై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచలయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ డిఎంహెచ్ఓ కార్యాలయం నుంచి గుప్తా పార్క్ సమీపంలో ఉన్న బిఈడి కళాశాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ అధిక రక్తపోటు వల్ల మెదడు నరాలు చిక్కిపోయి మనిషి అచేతనవస్థలోకి తీసుకొని వెళ్తాయన్నారు. తద్వారా ఆ రోగి మంచానికి పరిమితమైపోతారన్నారు. రక్తపోటును నియంత్రణ చేసేందుకు కనీసం మూడు రోజులకు ఒకసారి అయినా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. తద్వారా రక్తపోటుని అదుపు చేసుకుని ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు. రక్తపోటు అధికమవడం వల్ల గుండెపోటు తద్వారా పక్షవాతం వచ్చేసూచనలు అధికంగా ఉన్నాయన్నారు. అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవ గోడపత్రికను పెంచలయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళిని నిరాకరించడంతో కత్తితో దాడి



**వింజమూరు,మే17,ప్రభాతవార్త :** పెళ్ళిని నిరాకరించడంతో యువతిపై కత్తితో దాడి చేసిన సంఘటన వింజమూరు పట్టణంలోని వైశ్యాబజార్‌లో చోటుచేసుకుంది. కలిగిరి సిఐ ఫిరోజ్ తెలిపిన వివరాల మేరకు వింజమూరుకు చెందిన సంక్రాంతి పూజిత ,వంటేరు నాగరాజు లు నాలుగు సంవత్సరా లుగా ప్రేమించుకున్నారని అయితే నాగరాజుకు ఏపని లేకపోవడంతో పూజిత తల్లి బి-ఫార్మసి చదువుకున్న పూజితను ఇచ్చేందుకు ఇష్టపడలేదు. దాంతో నాగరాజు శుక్రవారం ఉదయం 8గంటల సమయంలో వైశ్యాబజారులోని పూజిత నివాసంలో పూజితపై దాడిచేయగా అడ్డు వచ్చిన ఆమె తల్లి కాంతమ్మపై కొబ్బరివ బో ండాలు కొట్టే కత్తితో దాడిచేయగా ఇరువురికి తీవ్ర గాయాలైనాయని కుటుంబ సభ్యులు హుటాహుటిన పట్టణంలోని ఓ ప్రవేటు వైద్యశాలలో ప్రథమచికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించినట్లు తెలిపారు. దాడిచేసిన నాగరాజును అదుపులోకి తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కోటిరెడ్డి తెలిపారు.

## శ్రీ ముత్తు మారియమ్మ వారి ఉత్సవాలు



**నెల్లూరు రూరల్, మే 17, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్‌లోని 32 డివిజన్ పొదలకూరు రోడ్డు ఇందిరా నగర్‌లో భక్తుల కొంగుబంగారంగా, కోర్కెలు తీర్చే కల్పవల్లిలా వెలసియున్న శ్రీ ముత్తు మారియమ్మ వారి దేవస్థానంలో 12వ తేదీ నుండి 19వ తేదీ వరకు అత్యంత వైభవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా పెన్నా నది నీటితో 108 కలిశాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. నెల్లూరు టక్కే మెట్టలో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నుండి శుక్రవారం ఉదయం 108 కలశాలతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరి ముత్తుమారి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. సుబ్రమణ్యస్వామి భక్తులు సూలాలు ధరించి కావడి మోశారు. క్రేన్ మీద పరువ కావడి ధరించి స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అమ్మవారి ఆలయంలో లలిత సహస్రనామం, సామూహిక కుంకుమార్చన పూజ, విశేష భజనలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆయన వ్యవస్థాపకులు శరవణ ముత్తు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులందరూ విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## కోదండరామస్వామి ఉత్సవాలు ప్రారంభం



**వింజమూరు,మే17,ప్రభాతవార్త :** రావిపాడులోని శ్రీ కోదండ రామస్వామి ఉత్సవాలు శుక్ర వారం ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త దంతులూరి వెంకటేశ్వ ర రావ్ - రమాదేవి దంపతులు అంకు రార్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయాన్నేఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శనివారం గరుడ వాహనం, ఆదివారం సీతారాము ల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరిం చాలన్నారు. దంతులూరి కృష్ణయ్య, రమణారావ్, వెంకటేష్, ప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టంగా బందోబస్తు



**నెల్లూరు అర్బన్, మే 17, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్‌లో వచ్చిన పోస్టల్ బ్యాలెట్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచి సీలు వేశారు. శుక్రవారం పోస్టల్‌లో వచ్చిన పోస్టల్ బ్యాలెట్ కవర్లను పోస్టల్ సిబ్బంది కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్‌కు అందజేసారు. ఈ పోస్టల్ బ్యాలెట్‌లను ట్రంక్ పెట్టెలో భద్రపరిచి సీలు వేశారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లో బాక్సులను ఉంచి స్ట్రాంగ్ రూమ్‌కు తాళలు వేసి సీలు వేశారు. సీల్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతకం చేశారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద రిజిష్టర్‌లో జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ బాపిరెడ్డి, వైసిపి ప్రతినిధి విద్యాధర్, టిడిపి ప్రతినిధి కృష్ణ చైతన్య పాల్గొన్నారు.



- రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో వెబెక్స్ ఓట్ల లెక్కింపుకు అన్ని విధాల సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారఉలతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకోవాలని, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి చెక్ పోస్టుల వద్ద టీంలను కొనసాగించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూముల వద్ద సిసి కెమెరాలు, పోలీసు బందోబస్తు పటిష్టంగా ఉంచాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల భద్రపరిచేటప్పుడు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉండే విధంగా చూడాలన్నారు. ఈ నెల 28 లోగా కౌంటింగ్ ఏజెంట్లు పేర్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్‌వోలకు తెలియజేయాలని, ఈ సమాచారాన్ని రాజకీయ పార్టీలకు సత్వరమే తెలపాలన్నారు. ప్రియదర్శిని కళాశాలలో స్ట్రాంగ్ రూముల వద్ద సీసీ టీవీలు ఏర్పాటు చేశామని, అక్కడ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా రోజూ పరిశీలించుకోవచ్చున్నారు. ఎన్నికల అనంతరం ఎలాంటి సంఘటనలు జరగకుండా అవసరమైన చోట పికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ఓలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## 18 నుంచి కోదండరాముని బ్రహ్మోత్సవాలు

**కోవూరు, మే 17 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో ఈ నెల 18 నుంచి 28వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి దర్గయ్య తెలిపారు. ఈ మేంకు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్క రిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలను సాంప్రదాయబద్దంగా నిర్వహించేలా ఇప్పటికే అన్ని ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. కోవూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త , ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ ఆలయాన్ని పున:ని ర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ఆలయం నూతన సొగసులతో ఒక ప్రత్యేకతను రూపొందించు కుందన్నారు. భక్తులు ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. మాజీ సీడీసీ చైర్మన్ కృష్ణారెడ్డి, ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు , రుత్వికులు నాగరాజు స్వామి, కోవూరు శివాలయం చైర్మన్ బండ్ల సురేష్, భక్తులు ఉన్నారు.



# సర్వేలంతా చీకట్లో రాయి విసరడమే

## అంతుచిక్కని ఓటర్ నాడి
## మహిళా ఓటర్లే కీలకం



**బుచ్చి మే 17 ప్రభాతవార్త** ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఓడర్‌నాడి అంతు చిక్కడం లేదు. మహిళా ఓటర్లు ఎక్కువ శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలలో మహిళలే కీలకమని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్‌మీడియాలో ప్రచార మాద్యమాలలో ఎవ్వరికి అనుకూలంగా వారు వ్రాస్తున్నారు తప్ప వాస్తవ పరిస్థితిలలో పూర్తి స్థాయిలో ఉహలకందని ఫలితాలు వచ్చే అవకాశం కనబడుతుంది. అనేక మంది సర్వేలు ప్రకటిస్తున్నారు.చీకట్లో రాయి వేసినట్లు వాళ్ళు అనుకున్న ఫలితాలు వస్తే మేము చెప్పింది కరెక్ట్ అంటు కాలర్లు వేగరవేయబోతున్నారు.ఈ సారి ప్రతి సెగ్మెంట్‌లో జరిగింది టైట్‌ఫట్ ఎప్పుడు జరగలేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఏ అభ్యర్థి గెలిచినా స్వల్ప మెజార్టీ మాత్రమే, ఏప్రభుత్వం వచ్చిన స్వల్ప ఆదిక్యత తోనే వస్తుంది. అధికార పార్టీకి కొన్ని అంశాలు కీలకంగా ఉంటే,ప్రతి పక్ష పార్టీకి మరికొన్ని అంశాలు కీలకంగా కనిపిస్తున్నాయి. గత ఎన్నిల ఫలితాల సమయంలో కొందరు ఓటర్లు మేము ఆపార్టీకి ఓటు వేయలేదు ఇంత మెజార్టీ ఎలా ఉచ్చింది ,ఏదో జరిగింది అంటు వ్యాఖ్యానించారు.ఈ సారి ఎన్నికలకు ఇతర రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి కూడా వచ్చి ఓట్లు వేశారు. మహిళా ఓట్లు ఎవ్వరికి వేశారు.... పెన్షనర్లు ఎవ్వరికి వేశారు.... ప్రభుత్వ ఉద్యోగులు ఎవ్వరికి వేశారో...... మైనార్టీలు ఎవ్వరి వేశారో.... మద్యతరగతి ప్రజలు ఎవ్వరికి వేశారో.... ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ ఓట్లు ఎవ్వరి పడ్డాయో అంతు చిక్కని అయోమయంలో అన్ని పార్టీల నేతలు ఆలోచనలో పడ్డారు. పైకి మాత్రం మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతు న్నాంటు ప్రబల్బాలు పలుకుతు న్నారు. మరో 18 రోజులలో ఈ ఉత్కంఠకు తెరపడ నుంది. అబ్బో సర్వేలు మాత్రం రెండు పార్టీలకు ప్రచార మాద్యమాలలో డంకా భజాయించి వస్తున్నాయి.



# అధికార పార్టీకి కొమ్ముకాసిన అధికారులు



**నెల్లూరు మే 17, ప్రభాతవార్త-వైద్యం** మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారులంతా కలిసకట్టుగా అధికార పార్టీ అయిన వైసీపీకి కొమ్ము కాశారని, అందులో ఎలాంటి అబద్ధం లేదని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి తెలిపాడు. శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న రామనారాయణరెడ్డి నివాస సమీపంలోనే, ఆయన సోదరుడైన మాజీ ఎమ్మెల్యే దివంగత నేత ఆనం వివేకానందరెడ్డి స్మరణకి గుర్తుగా ఆనం వివేకా నూతన సమావేశ మందిరాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కంభం విజయరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఆనం వివేకానందరెడ్డి కుమారుడు, కార్పొరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి, రామనారాయణరెడ్డి కుమారుడు సుభకర్‌రెడ్డి, కుమార్తె కొండ్రెడ్డి, ఆనం కైవల్యరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, బ్రహ్మానందరెడ్డిలు పాల్గొన్నారు. రామనారాయణరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఆయన మాట్లాడుతూ అన్నిపార్టీలని సమానంగా చూడాల్సిన జిల్లా అధికార యంత్రాంగం అధికార పార్టీకి మాత్రమే ఎన్నికల్లో సహకరించిందని ఆరోపించాడు. అధికారులు సహకరించికపోయినా వెనుకడుగు వేయలేదన్నాడు, పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్నికల సమయంలో భద్రత కోసం ఉండాల్సిన ఆర్మ్‌డ్ రక్షణ భటులను నియమించిన దాఖలాలే లేవన్నాడు. గతంలో సార్వత్రిక ఎన్నికల్లో మర్రిపాడు మండలంలో నాటు బాంబులు విసురుకున్న చరిత్ర ఉన్న అక్కడ,1 నుంచి 10వరకు క్రిటికల్ బూత్‌లని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, ఎస్పీ, తమ నియోజకవర్గ ఆర్వోకి కూడా లిస్టు ఇచ్చామని, అయితే ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద కనీసం సాధారణ కానిస్టేబుల్ లేదని, అక్కడ ఒక మహిళా కానిస్టేబుల్, ఎన్‌సీసీ క్యాండిడేట్‌ని ఉంచడం దారుణమన్నాడు. నాటుబాంబులు సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నటువంటి అలాంటి ప్రాంతాల్లో వీళ్లని ఏర్పాటు చేశారని, తాము వెంటనే ఇక్కడ తమకు న్యాయం జరగడం లేదంటూ ఎన్నికలు అపేయాలని చెప్పడంతో, అప్పుడు ఆర్మ్‌డ్ పోలీసులని పంపిచేరన్నాడు. ఒక పోలింగు బూత్‌లో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి సతీమణి దిట్టవేసి, నా కొడుకుకి ఓటు వేయాలంటూ బూత్‌లో కూర్చుని ఓటర్లను ప్రభావితం చేసిందన్నాడు. తమనాయకుడు ఏఎస్పీకి తెలియచేస్తే, ఆయన ఆమెని బయటకి పంపించడం జరిగిందన్నాడు. ఆ 10 బూత్‌ల్లో దొంగ ఓట్లను వేసేందుకు ఎన్నికల ముందే వ్యూహం రచించారన్నాడు. అందుకు ఈ జిల్లా పోలీసు యంత్రాంగం వత్తాసు పలికిందని ఆనం విమర్శించాడు. 1 నుంచి 10 వరకు బూత్‌ల్లో గత ఎన్నికలతో పోల్చితే, చివరి దాంట్లో 5 శాతం ఓట్లను మిగిల్చేవారని, మొత్తం బ్యాలెట్లన్ని పూర్తి చేసుకునేవారని, దానిని ప్రశ్నించే దానికే లేదని, అయితే ఈసారి తమ నేతలైన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయన సతీమణి శాంతకుమారి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు,కంభంవిజయరా మిరెడ్డి, బ్రహ్మానందరెడ్డిలు అప్రమత్తమై, మా ఏజెంట్లని పూర్తిగా అప్రమత్తం చేసి, దాదాపు ఆ పది బూత్‌ల్లోనే 3వేల పైచిలుకు ఓట్లకు అడ్డుకట్ట వేశారన్నాడు. దీనికంతటకీ కారణం అధికారికంగా సరైన రక్షణ లేకపోవడమేనని ధ్వజమెత్తాడు. తమకు తామే రక్షకులుగా తయారై, తమ విజయానికి తామే కృషి చేశామని, వైసీపీ ధౌర్జన్యంగా ఓటింగు పాల్పడకుండా తమ నాయకులంతా ఎక్కడికక్కడ అడ్డు కోవడంతో, నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 9వేల నుంచి 10వేల ఓట్లుకు గండి కొట్టామని తెలిపాడు. అధికార యంత్రాంగం తమకు సహకరించికపోయినా, మా పార్టీ యంత్రాంగం సహకారంతో అరాచకాలను అడ్డుకోగలగామన్నాడు. బూత్‌లో ఉద్యోగులు మాత్రం ఇరువర్గాలకి సమన్యాయం చేశారని తెలియచేశాడు. ఈ విధమైన ఓటింగ్ అక్కడ జరిగిందని చెప్పాడు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి తరపున పోటీ చేస్తున్న మా విజయాలకి, బూత్ ఏజెంట్లతో కూడా టెలీ, జూమ్ కాన్ఫరెన్స్‌లు పెట్టిన విధానం, సాంకేతికని వాడుకున్న తీరు ఆమోఘమని చంద్రబాబుని ఆనం కొనియాడాడు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న అభ్యర్థులందరూ విజయం వైపు నడిపిస్తున్నాడన్నాడు. అలాగే తమ విజయాల కోసం జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేసిన సేవలు మరచిపోలేమని వెల్లడించాడు. నాలుగు దశాబ్ధాల ఎన్నికలని నేను చూశానని, ఎన్నికలు జరిగిపోయిన తరువాత కూడా, వైసీపీ నేతలు, కార్యకర్తలు దాడులు, హింసాత్మక వాతావరణాన్ని ఎన్నడూ చూడలేదని, ఓటు వేయలేదని మహిళని కొట్టడం, ఏజెంట్లుగా ఉన్నారని వారి భార్యబిడ్డలని హింసించి, చివరికి ప్రాణాలు తీసేందుకు కూడా సిద్ధమైయ్యారన్నాడు, మీడియాలో చూస్తూంటే ఇంతటి నీచమైన సంస్కృతికి, దిగజారుడు రాజకీయాలకు శ్రీకారం చుట్టిన నీచుడు జగన్ అని, అలాంటి వ్యక్తి సీఎంగా ఉండేందుకు అర్హుడు కాదన్నాడు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ స్పందించి ప్రధాన కార్యదర్శి, డిజీపీలని విచారిస్తున్నారని పేర్కొన్నాడు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎన్నికల సమయంలో సస్పెండ్, బదిలీలు చేయడం దేశంలోనే ఆంధ్రాలోనే జరిగిందన్నాడు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇప్పటి వరకు జరగలేదన్నాడు. ఇంతమంది అధికారులు సస్పెండ్, విచారణ, బదిలీలకు గురైంది లేదని వివరించాడు. వాళ్ళ జీవితంలో ఇది ఒక బ్లాక్ మార్క్‌న్నాడు. అంబేద్కర్ అన్నివర్గాల వారికి సమన్యాయం చేయాలని, రాజ్యాంగాన్ని రచించి, మీకు అధికారాన్ని కల్పిస్తే, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులారా ప్రజా వ్యతిరేక పనులను పాల్పడుతున్న వారికి కొమ్ముకాస్తూ రాజ్యాంగానికి తూట్లుపొడవడమేనా అంటూ, మీరు అసలు అధికారులేనాంటూ తీవ్ర స్థాయిలో ఆనం ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. మీలాంటి అధికారుల వల్ల వ్యవస్థలే అస్థవ్యస్తం అయి పోతున్నాయని ఆయన మండిపడ్డాడు. జగన్, సజ్జల రామకృష్ణారెడ్డిలకి చాలామంది అధికారులు ఊడిగం చేశారని రామనాయణరెడ్డి అన్నాడు.

**జగన్ చివరి సెల్ఫీ జగన్** ఇప్పటి వరకు కేబినెట్ సమావేశాలకు తప్ప, ఆయన కార్యాలయాన్ని ఇప్పటి వరకు ఏనాడూ, తన కార్యాలయాన్ని జగన్ విడిచిపోలేదన్నాడు. అయితే జగన్ యుకేకి పోయే ముందు ఆయనకి రాజకీయం, పరిపాలన పరంగా సలహాలు, ఎన్నికల కోసం సర్వే నిర్వహించిన పీకే కార్యాలయానికి పోయాడని, అక్కడ వారితో సెల్ఫీలు దిగాడని, ఇకపై ఆయనకి ఇదే చివరి సెల్ఫీ కావచ్చన్నాడు. ఎందుకంటే రేపు రాబోయేది టీడీపీ, జనసేన, బీజేపీల ఎన్డీయే కూటమిమన్నాడు. రాష్ట్రంలో సీఎం కాబోయేది చంద్రబాబన్నాడు. సంక్షేమం కోసం రూ. 14వేల కోట్లు అప్పు తెచ్చిన ధనాన్ని, ఒక్క నెలలో దోచేసిన ఘనుడు జగన్ అన్నాడు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కన్నా, నీకు ముడుపులు ఇచ్చేవారే నీకు ముఖ్యమని, నువ్వు మేకవన్నె పులివని, మాఫియాని మేపేవాడిని నేను తొలి నుంచే చెప్పానని ఆయన గుర్తుచేశాడు. ఈ నూతన కార్యాలయంలో మొదట సమావేశాన్ని నిర్వహించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

### కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషం.. అబ్దుల్‌అజీజ్

దివంగత నేత, మాజీ శాసనసభ్యుడు ఆనం వివేకానందరెడ్డిని స్మరించుకునేందుకు, ఆయన తమ్ముడు ఆనం రామనారాయణరెడ్డి సమావేశ మందిరాన్ని నిర్మించడం, దానిని నా చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ అన్నాడు. తన చిన్నప్పటి నుంచి వివేకానందరెడ్డిని చూస్తూ పెరిగానని అజీజ్ గత స్మృతులను గుర్తు చేసుకున్నాడు. అలాంటిది నేడు ఆయన స్మారక సమావేశ మందిరాన్ని నిర్మించడం ఆనందంగా ఉందన్నాడు. ఆనం కుటుంబాన్ని జిల్లా ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరన్నాడు. రాష్ట్రంలో ఆనం కుటుంబానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నాడు. తక్కువ సమయంలో ఆత్మకూరులో పోటీ చేయమని టీడీపీ అధిష్టానం చెప్పడం, తక్కువ సమయం ఉన్నా మొదట ఆత్మకూరు నియోజకవర్గమే అత్యధిక మెజార్టీతో గెలుస్తుందన్నాడు. జూన్ 4న మొట్టమొదట టీడీపీ జెండా ఎగురబోయే నియోజకవర్గం ఆత్మకూరేనన్నాడు. కూటమి గెలుపు కోసం సహాయ సహకారాలు అందించిన మీడియా, కూటమి అభ్యర్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాడన్నాడు.

